# 7. సత్యమార్గము

**నేపథ్యం:**
- మీ వద్దనున్న ఏదేని ఒక నాణాన్ని పరిశీలించండి.
- దానిపై నున్న జాతీయ చిహ్నం కింద ఏమి రాసి ఉంది?
- దాని అర్థం ఏమిటి?

ఇప్పుడు అదే అర్థాన్ని తెలియచెప్పే కింది గేయకథను చదువుదామా! మరి.



తెలిసి తెలియని చిన్న తనమున
బాలుడొక్కడు తప్పు చేసెను
తప్పు చేసిన వెంటనే తన
తప్పు నాతడు తెలిసికొనియెను

తల్లిదండ్రులు గురులు హితులకు
తెలియకుండగ తప్పుజేయుట
పాపమనియెడు పరమ సత్యము
పాఠమందున నతడు చదివెను

తాను చేసిన తప్పు వెంటనే
తండ్రి దగ్గర చెప్పవలెనని
మనసునందున ఎంచి బాలుడు
కొన్ని రోజులు మధన పడియెను

తండ్రితోడుత చెప్పి తప్పును
తగిన దండన పడయగోరి
అతడిట్టుల పత్రమందున
తుదకు వ్రాసి తండ్రికిచ్చెను:

చెప్పకుండగ మీకు తండ్రీ!
తప్పునొక్కటి మీకు జేసితి
తప్పుజేసిన వెంటనే నా
తప్పు నేనును తెలుసుకొంటిని

అట్టి తప్పుకు ఉచితమైనా
యట్టి దండన నాకు వేయుడు
అనెడి పత్రము తండ్రి కొసగి
వినయమలరగ నిలిచె బాలుడు

పత్రమంతయు చదివి ఆయన
పట్టరానీ సంతసముతో
చేసినట్టే ఒప్పుకొంటివి
వలదు దానికి శిక్ష ఏమియు
ఎల్లవేళల నిజము పలుకుము
అనుచు తనయుని సత్యసంధత
కాదినమునె బీజమేసెను.

చిన్ననాడే సత్యసంధత – చూపి పెద్దల మెప్పు పొందిన
బాలుడే మన జాతిపితయై – పూజలందిన ఘనుడు బాపూ!

**I. వినండి–సంభాషించండి.**

గాంధీజీని 'జాతిపిత' అని ఎందుకన్నారు?

**II. కొత్త పదాలు తెలుసుకుందాం.**

మదనపడియెను = ఆలోచించుకొను;
దండనపడియగోరి = శిక్ష పొందాలని తలచి;
పత్రమందున = ఉత్తరమందున;
బీజము = విత్తనము; ఘనుడు = గొప్పవాడు.

**III. ఇద్దరేసి విద్యార్థులు జతలుగా ఏర్పడి ఒకరి తరువాత ఒకరుగా గేయంలోని రెండేసి పంక్తులను లయబద్ధంగా అంతరాయం కలుగకుండా చదవాలి.**

**IV. వినండి–ఆలోచించండి–రాయండి.**

**కింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.**

(మీకు, శిక్ష, తెలిసి, నిజము)

1. తన తప్పు నాతడు ________ కొనియెను.
2. తప్పు నొక్కటి ________ చేసితి.
3. వలదు దానికి ________ ఏమియు.

**V. భాషాంశాలు**

**అ. వ్యతిరేక పదాలు రాయండి.**

1. చిన్న x ________
2. తప్పు x ________
3. ఉచితము x ________
4. నిజము x ________

**ఆ. కుండలీకరణములో అడిగిన విధంగా వాక్యాన్ని మార్చి రాయండి.**

1. తప్పునాతడు తెలిసికొనెను.
(వ్యతిరేకార్థక వాక్యము)
2. బాలుడు కొన్ని రోజులు మధనపడెను.
(వర్తమాన కాలం)
3. నా తప్పు నేనును తెలిసికొంటిని
(వచనం మార్చి రాయండి)
4. పత్రము వ్రాసి తండ్రి కిచ్చెను. (వాచకము)

**VI. సృజనాత్మకత :–**

**అ. తెలిసి–తెలియక తప్పు చేసిన బాలగాంధీ గురించి ప్రవాహాకృతిలో పూరించండి.**

ఏమని బాధపడెను → ఏమి చేసెను → తండ్రి ఏమనెను

| ఏమని బాధపడెను | ఏమి చేసెను | తండ్రి ఏమనెను |
|---|---|---|
| • ________ | • ________ | • ________ |
| • ________ | • ________ | • ________ |
| • ________ | • ________ | • ________ |

**భాష–గమ్మత్తు**

**గడినుడిని పూరించండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ☐ | ☐ | స | | | ........................................ గాంధీజీ 'ఆయుధం' |
| | ☐ | త్య | ☐ | | ........................................ 'ప్రతి రోజు' .... సమానార్థపదం |
| | | మే | ☐ | | ........................................ 'నేను' .. బహువచనం |
| | | వ | ☐ | | ........................................ అవసరం లేదని చెప్పడం |
| ☐ | ☐ | జ | ☐ | | ........................................ 'జయం' వ్యతిరేకపదం |
| | ☐ | యు | | | ........................................ 'కనికరం' సమానార్థపదం |
| | | తే | ☐ | ☐ | ........................................ తెలుగు 'చాయ్' |

**నేనివి నేర్చుకున్నా.**



• ఆత్మవిమర్శ చేసుకోవాలి. • సత్యాన్ని పలకాలి. • తప్పు చేస్తే పశ్చాత్తాప పడాలి.
• చేసిన తప్పులు దిద్దుకోవాలి. • అప్పుడే ఆత్మవిశ్వాసంతో ఆనందంగా ఉండవచ్చు.